



తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 142 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ శనివారం- 18 - ఏప్రిల్- 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## షేక్ హసీనాను బంగ్లాకు అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం



- కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతానికి భారత్ ప్రయత్నిస్తోందని వెల్లడి

ఢిల్లీ : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను అప్పగించాలంటూ ఆ దేశం నుంచి వచ్చిన అధికారిక అభ్యర్థనపై భారత్ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ అంశంపై చట్టపరమైన, న్యాయ మార్గాల ద్వారా సమీక్షిస్తున్నట్లు విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్ ధీర్ జైశ్వాల్ తెలిపారు. బంగ్లాలో నెలకొన్న అనేక నాటకీయ రాజకీయ మార్పుల

## ఉత్తరాది, దక్షిణాది అంటూ ఎందుకంటున్నారు

# దేశమంతా ఒకటే

- గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకుని వస్తాం
- అప్పుడు బిల్లుకు మద్దతిస్తారేమో వేణుగోపాల్‌ను చెప్పమనండి : అమిత్ షా



ఢిల్లీ : దేశంలోని చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లను వేగంగా అమలు చేయాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులపై శుక్రవారం సుదీర్ఘ చర్చలు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 4 గంటలకు ఓటింగ్ జరగనుంది. డీలిమిటేషన్ బిల్లులకు సాధారణ మెజారిటీయే అవసరమైనందున అవి సులభంగానే ఆమోదం పొందే అవకాశముంది. రాజ్యాంగ సవరణ బిల్లుకు మూడింట రెండొంతుల మెజారిటీ కావాల్సి ఉంటుంది. దీనిపైనే ఉత్కంఠ నెలకొంది. "1972లో ఇందిరా ప్రభుత్వం లోక్‌సభ సీట్లను 545కు పెంచింది. డీలిమిటేషన్ తర్వాత 50 శాతం స్థానాలు పెరుగుతాయి. ఇన్నాళ్లపాటు సీట్ల సంఖ్య పెంచకుండా అడ్డుకున్న ఘనత వారిదే. ఈ బిల్లు వల్ల దేశంలో 50 శాతం ఉన్న మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కుతున్నాయి. కాలానికి అనుగుణంగా సీట్ల సంఖ్యలోనూ మార్పు రావాలి. మహిళా బిల్లును వ్యతిరేకిస్తూ సమయం వృథా చేయకండి. డీలిమిటేషన్ తర్వాత తమిళనాడులో మహిళలకు 20 సీట్లు దక్కుతాయి. 2021లో కరోనా వల్ల జనగణన చేయలేకపోయాం. దేశంలోని కులాలను లెక్కించాలని డిమాండ్ చేశారు. 140 కోట్ల జనాభాకు స్పష్టం చేస్తున్నాం, ఈ ఏడాది జనగణన పూర్తవుతుంది. మిగతా..2లో

## మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ

# చిత్రపటాన్ని మార్చే కుట్ర

## కేంద్రంపై రాహుల్ ధ్వజం

- ★ మహిళా రిజర్వేషన్ల మాటున డీలిమిటేషన్
- ★ అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే మోదీ వ్యూహం



ఢిల్లీ : ప్రభుత్వం ఇప్పుడు పెట్టేది అసలు మహిళా బిల్లే కాదని, 2023లోనే అది ఆమోదం పొందిందని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. ఇప్పుడు కొత్తగా మహిళా బిల్లు పెట్టాల్సిన అవసరమే లేదని చెప్పారు. మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. పాత మహిళా బిల్లును రద్దుచేసి కొత్త బిల్లు తీసుకురావాలని కేంద్రానికి సవాల్ విసిరారు. మిగతా..2లో

## కేటీఆర్ ను టార్గెట్ చేస్తూ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత



- పదేళ్లుగా కేటీఆర్ ప్రజల్లోకి ఎందుకు వెళ్లలేదన్న కవిత
- ఇప్పుడు పాదయాత్ర చేస్తానంటే ఎవరు నమ్ముతారని ఎద్దేవా
- అందరికీ అధికారం కావాలని తాను అన్న తర్వాతే కష్టాలు మొదలయ్యాయని వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు కేటీఆర్ పై విమర్శల దాడిని ఉధృతం చేశారు.

## ధాన్యం సేకరణ కోసం కేంద్రమంత్రిని

# కలిసిన సీఎం రేవంత్ రెడ్డి

- కేంద్రమంత్రి జోషితో రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ
- 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని విజ్ఞప్తి
- రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులపై చర్చ



హైదరాబాద్ : కేంద్ర ఆహార, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలిశారు. వానాకాలం యాసంగి పంటకు సంబంధించి 30 లక్షల మెట్రిక్ టన్నుల పారా బాయిల్డ్ ధాన్యం సేకరించాలని వారు కేంద్రమంత్రిని కోరారు. 2025-26 సీజన్ కు గాను యాసంగి పంట 90 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని కేంద్రమంత్రికి రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు. ధాన్యం సేకరణ, కేంద్ర ప్రభుత్వం వాటా సంబంధిత అంశాలపై కేంద్రమంత్రితో వారు చర్చించారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ నుంచి రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. మిగతా..2లో

## బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు



- ★ బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.
- ★ బీసీ సంక్షేమ శాఖ లో పెండింగ్ అంశాలపై సమీక్షా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు.

హైదరాబాద్, ఏప్రిల్ 17 : బీసీ సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. ఈరోజు(శుక్రవారం) తెలంగాణ సచివాలయంలో బీసీ సంక్షేమ శాఖపై మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ బాలమయాదేవి , బీసీ గురుకులాల సెక్రెటరీ సైదులు , ఎండీ మల్లయ్య బట్టు, అలోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. బీసీ సంక్షేమ శాఖలో పెండింగ్ అంశాలపై మిగతా..2లో

## డీలిమిటేషన్‌తో అన్యాయం జరిగితే ఊరుకోం: లోక్‌సభలో మిథున్ రెడ్డి



- పత్యేక హోదా అంశాన్ని లోక్ సభలో గుర్తు చేసిన మిథున్ రెడ్డి
- హోదా ఇస్తామని చెప్పి.. ఆ తర్వాత చట్టంలో లేదని తప్పించుకున్నారని విమర్శ
- డీలిమిటేషన్ విషయంలో అదే పునరావృతమైతే సహించేది లేదని హెచ్చరిక

అమరావతి : నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రక్రియపై పార్లమెంట్ సాక్షిగా వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు. గతంలో విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్‌కు 'ప్రత్యేక హోదా' ఇస్తామని హామీ ఇచ్చి, ఆ తర్వాత చట్టంలో లేదంటూ తప్పించుకున్నారంటూ మండిపడ్డారు. ఇప్పుడు డీలిమిటేషన్ విషయంలో కూడా అదే తీరు పునరావృతమైతే సహించేది లేదని ఆయన తెగేసి చెప్పారు. డీలిమిటేషన్ అనేది దేశ నిర్మాణానికి ఉపయోగపడాలి తప్ప, ప్రతిపక్షాలను అణగదొక్కే సాధనంగా మారకూడదని ఆయన హితవు పలికారు. ముఖ్యంగా ఏపీలో లోక్‌సభ స్థానాల విషయంలో మిగతా..2లో

## రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి: డీజీపీ శివధర్ రెడ్డి




- రోడ్డు భద్రతపై ప్రజలకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పలు కీలక సూచనలు చేశారు.
- మనల్ని మనం కాపాడుకుందామనుకునే లోపే ప్రమాదం జరిగిపోతుందని తెలిపారు.

సిద్దిపేట జిల్లా, ఏప్రిల్ 17 : రోడ్డు భద్రతపై ప్రజలకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి (౧వశ్రీఖఅస్త్రుఖు ఙ+ూ ూష్త్రఅజుస్త్ఘుతీ =వ౧౧ఎ) పలు కీలక సూచనలు చేశారు. రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గజ్వేల్ మహతి ఆడిటోరియంలో ఈరోజు(శుక్రవారం) మిగతా..2లో

## వైసీపీ పాలనలో 30 వేల మంది చనిపోయారు



- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణలో పలు సంస్కరణలు చేపట్టామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.
- వైసీపీ పాలనలో నాసిరకం మద్యం వల్ల ప్రజలు అనారోగ్యానికి గురయ్యారని, భారీ స్కామ్ కూడా జరిగిందని ఆరోపించారు.

## పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు...

# మరో స్టాండప్ కమెడియన్ అరెస్ట్

- పవన్ కల్యాణ్‌పై వివాదాస్పద వ్యాఖ్యల కలకలం
- మరో స్టాండప్ కమెడియన్ రఫీక్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు
- బెయిల్‌పై విడుదలైన కమెడియన్ అనుదీప్ కటికాల
- వ్యక్తిగత విమర్శల వెనుక రాజకీయ కుట్ర ఉందన్న అనుమానాలు



అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని వ్యక్తిగత విమర్శలకు దిగిన ఇద్దరు స్టాండప్ కమెడియన్లపై పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే అనుదీప్ కటికల అనే కమెడియన్‌ను అరెస్ట్ చేయగా, తాజాగా విశాఖపట్నంకు చెందిన మరో కమెడియన్ రఫీక్ మొహమ్మద్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హాస్యం పేరుతో సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై ఈ ఘటనలు తీవ్ర చర్చకు దారితీశాయి. గత కొంతకాలంగా పవన్ వైవాహిక జీవితం, ఆయన కుటుంబ సభ్యులను మిగతా..2లో

## యూరప్ పర్యటనకు

# జగన్‌కు గ్రీన్ సిగ్నల్

## 25 రోజుల విదేశీ యాత్రకు సీబీఐ కోర్టు అనుమతి

- యూకేతో పాటు యూరప్ దేశాల్లో పర్యటించనున్న జగన్
- కుటుంబంతో కలిసి 25 రోజుల పాటు విదేశీ పర్యటన
- పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు సీబీఐకి ఇవ్వాలని కోర్టు ఆదేశం



అమరావతి : వైసీపీ అధినేత జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూకేతో పాటు యూరప్‌లోని పలు దేశాలను సందర్శించేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

### పవన్‌పై అనుచిత వ్యాఖ్యలు...

# మరో స్టాండప్ కమెడియన్ అరెస్ట్

కించపరిచేలా కొందరు సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ కల్యాణ్‌తో పాటు రామ్ చరణ్, ఉపాసన, నారా లోకేశ్, నందమూరి బాలకృష్ణలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన అనుదీప్ కటికలను కాకినాడ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్ చేశారు. ఈ ఘటన మరువక ముందే రఫీక్ మొహమ్మద్ అనే కమెడియన్ గతంలో చేసిన వీడియోలు వెలుగులోకి వచ్చాయి. పవన్ ముగ్గురు భార్యల గురించి, ముఖ్యంగా ఆయన భార్య అన్నా లెజినోవా గురించి రఫీక్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర ఆగ్రహానికి కారణమయ్యాయి. ఈ వ్యాఖ్యలు సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని జనసేన నేత సాయన శివనారాయణ మచిలీపట్నంలోని చిలకలపూడి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం రాత్రి విశాఖపట్నంలోని రఫీక్ నివాసానికి వెళ్లి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. పవన్ కల్యాణ్ ఇప్పుడు కేవలం సినీ నటుడు మాత్రమే కాదు, రాష్ట్ర డిప్యూటీ సీఎంగా కీలక హోదాలో ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకే రాజకీయ ప్రత్యర్థుల ప్రోద్బలంతోనే ఈ కమెడియన్లు వరుసగా దాడులకు దిగుతున్నారని కూటమి మద్దతుదారులు ఆరోపిస్తున్నారు.

# యూరప్ పర్యటనకు జగన్‌కు గ్రీన్ సిగ్నల్

కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు. అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

### డీలిమిటేషన్‌తో అన్యాయం జరిగితే ఊరుకోం:

# లోక్‌సభలో మిథున్ రెడ్డి

ఒక్క సీటు తగ్గినా, లేదా రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగేలా ఏ చిన్న అన్యాయం జరిగినా ఎట్టి పరిస్థితుల్లోనూ ఒప్పుకోబోమని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే వైసీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి సైతం ఇదే అంశంపై స్పందిస్తూ.. రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య సీట్ల కేటాయింపులో సమానత్వం ఉండాలని, అప్పుడే డీలిమిటేషన్‌కు అసలైన సార్థకత ఉంటుందని పేర్కొన్నారు. సీట్ల పంపకాల్లో తేడాలు వస్తే పోరాటం తప్పదని పార్టీ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చింది. జనాభా నియంత్రణ పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలను శిక్షించేలా ఈ ప్రక్రియ ఉండకూడదన్నదే వైసీపీ ప్రధాన డిమాండ్‌గా కనిపిస్తోంది.

### ఉత్తరాది, దక్షిణాది అంటూ

# ఎందుకంటున్నారు- దేశమంతా ఒకటే

ఇప్పటికే జనగణన ప్రారంభమైంది. ఉత్తరాదికి ఎంత అధికారం వస్తుందో, దక్షిణాదికి అంతే వస్తుంది.ఉత్తరాది, దక్షిణాది అంటూ ఎందుకంటున్నారు, దేశమంతా ఒకటే. ఆ ప్రాంతం, ఈ ప్రాంతం, అంటూ విభజన రాజకీయాలు చేస్తున్నారు. గట్టిగా చెప్పినంత మాత్రాన అబద్ధాలు నిజం కావు. ప్రస్తుతం దక్షిణాది 5 రాష్ట్రాల్లో 129 సీట్లు ఉన్నాయి. అవి 195 అవుతాయి. దక్షిణాదిలో సీట్ల సంఖ్య 23.7 శాతం ఉంది. పెంచాక కూడా అంతే ఉంటుంది. గంట సమయం ఇస్తే బిల్లులో సవరణలు చేసుకుని వస్తాం. అప్పుడు బిల్లుకు మద్దతిస్తారేమో వేణుగోపాల్‌ను చెప్పమనండి. మహిళా బిల్లును, డీలిమిటేషన్ బిల్లును వేరు చేస్తారా. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం 50 శాతం పెంచుతారా? అని అడిగిన వేణుగోపాల్. 50 శాతం పెంచుతూ సవరణ తెచ్చేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. సభను గంటసేపు వాయిదా వేస్తే బిల్లులో సవరణ చేసి సభ్యులకు కాపీలు ఇస్తాం." అమిత్ షా పేర్కొన్నారు.

### షేక్ హసీనాను బంగ్లాకు

# అప్పగించే అంశాన్ని సమీక్షిస్తున్నాం

అనంతరం ఏర్పడిన కొత్త ప్రభుత్వంతో తన భాగస్వామ్యాన్ని స్థిరీకరణకు భారత్ ప్రయత్నిస్తున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. "ప్రస్తుతం కొనసాగుతున్న న్యాయ, అంతర్గత చట్టపరమైన ప్రక్రియల్లో భాగంగా బంగ్లాదేశ్ అభ్యర్థనను పరిశీలిస్తున్నాం. ఈ విషయంపై సంబంధిత వర్గాలు అన్నింటితో నిర్మాణాత్మకంగా చర్చలు కొనసాగిస్తాము. అన్ని పరిణామాలను మేము చాలా నిశితంగా గమనిస్తున్నాం. కొత్త ప్రభుత్వంతో నిర్మాణాత్మకంగా కలిసి పనిచేయడానికి, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయాలనే భారత్ ఆకాంక్షను విదేశాంగ మంత్రి ఇప్పటికే చెప్పారు. వాణిజ్యం, ఇంధనం, ప్రాంతీయ భద్రత రంగాల్లో సహకారం కోసం కొత్త ప్రతిపాదనలను అన్వేషించడానికి అధికారిక మార్గాలను ఉపయోగించుకోవడానికి ఇరు దేశాలు అంగీకరించాయి. ప్రాంతీయ, ప్రపంచ సమస్యలపై ఇరు దేశాల దృక్పథాలను ఏకీకృతం చేయడానికి త్వరలోనే అధికారిక సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. అటు హసీనా అప్పగింతపై ప్రతిష్టంభన ఉన్నప్పటికీ భాగస్వామ్యం పటిష్టంగా కొనసాగుతుంది."

### బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్

# కార్యక్రమాలు: పొన్నం ప్రభాకర్

ఈ సమీక్షా సమావేశంలో చర్చించామని పేర్కొన్నారు. బీసీ విదేశీ విద్యానిధికి సంబంధించి లబ్ధిదారుల ఎంపికపై సమావేశంలో మాట్లాడామని తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బీసీ గురుకులాల్లో ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించాలని నిర్ణయించామని అన్నారు. హాస్టళ్లు, గురుకుల పాఠశాలల అద్దెలు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. వచ్చే విద్యా సంవత్సరం సమయానికి విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు చేరాలా చర్యలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. కాటమయ్య రక్షణ కవచాలను.. శిక్షణ ఇచ్చిన వారికి కిట్స్ అందజేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

### రోడ్డు ప్రమాదాలపై

# అప్రమత్తంగా ఉండాలి: డీజీపీ శివధర్ రెడ్డి



'అరైవ్ అలైవ్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీజీపీ శివధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హైమావతి, కమిషనర్ రష్మీ పెరుమాళ్, ట్రైనీ ఐపీఎస్ ఆయేషా ఫాతిమా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడారు. మనల్ని మనం కాపాడుకుందామనుకునే లోపే ప్రమాదం జరిగిపోతుందని తెలిపారు. వాహనాలు లెఫ్ట్ నుంచి ఓవర్ టెక్ చేయడం చాలా తప్పు, ప్రమాదమని హెచ్చరించారు. వాహనాలు రోడ్డుకు ఎడమ వైపునకు మాత్రమే నడపాలని సూచించారు. రైట్ సైడ్ నుంచి ఓవర్ టేక్ చేసిన తర్వాత తిరిగి లెఫ్ట్ సైడ్‌కి వచ్చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. మీరే వాహనాన్ని నడపడమే కాదని.. ఎదుటి వారి డ్రైవింగ్‌ను కూడా పరిశీలించాలని చెప్పుకొచ్చారు. హైవే మీద వాహనంతో వెళ్లే వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని అన్నారు. ఫోర్ వీల్లర్ నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. ఆటో డ్రైవర్లు కాకి యూనిఫాం ధరించి ఈ కార్యక్రమానికి రావడం చాలా సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఆటో వాళ్లు వారి గౌరవ ప్రతిష్ఠలను కాపాడుకోవాలని మార్గనిర్దేశం చేశారు. సమాజంలో మీ మీద గొప్ప నమ్మకం ఉందని తెలిపారు. రోడ్డు భద్రతలపై ఎక్కడి నుంచో వచ్చి తాము చెప్పాల్సిన అవసరం లేదన్నారు. మీకు మీరుగా బాధ్యత కలిగి ఉండాలని.. చేయి పోయిన, కాలు పోయిన సరిపెట్టుకోవచ్చు కానీ ప్రాణం పోతే తిరిగిరాదనే విషయాన్ని వాహనదారులు గుర్తుంచుకోవాలని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు.

# వైసీపీ పాలనలో 30 వేల మంది చనిపోయారు

మొదటి పేజి తరువాయి

గుంటూరు జిల్లా: రాష్ట్రంలో ఎక్సైజ్ శాఖలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం నియంత్రణ, నాణ్యత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రంలో నాసిరకం మద్యం సేవించి అనేక మంది అనారోగ్యానికి గురయ్యారని, దాదాపు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. జగన్ రెడ్డి పాలనలో సరైన బ్రాండ్లు అందుబాటులో లేక ప్రజలు ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చుకుని తాగాల్సి వచ్చిందని విమర్శించారు. దేశంలోనే అతిపెద్ద మద్యం స్కామ్ వైసీపీ ప్రభుత్వంలోనే జరిగిందని, దాదాపు రూ.3,500 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం నియంత్రణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, చిత్తూరు ప్రాంతాల్లో అత్యాధునిక ల్యాబ్‌లను ఏర్పాటు



చేశామని తెలిపారు. మద్యం నాణ్యతను పరీక్షించి, ప్రజలకు హానికరంగా ఉన్న బ్రాండ్లను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు. ప్రజలు విచ్చలవిడిగా మద్యం సేవించకుండా ఉండేందుకు వైన్ షాపుల్లో ప్రత్యేక గదుల (రూమ్) అనుమతులు కూడా ఇచ్చామని మంత్రి వివరించారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మద్యం విధానంలో మరిన్ని మార్పులు తీసుకురావడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# కేటీఆర్ ను టార్గెట్ చేస్తూ మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేసిన కవిత

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్‌లోని జాగృతి కార్యాలయంలో పలు సామాజిక సంఘాల నేతలతో భేటీ అయిన ఆమె, గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై రాజకీయంగా అత్యంత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "పదేళ్ల పాటు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ ఎందుకు ప్రజల్లోకి పోలేదు? ఇప్పుడు పాదయాత్రలు చేస్తానంటే ఎవరు నమ్ముతారు?" అని ఆమె సూటిగా ప్రశ్నించారు. కేటీఆర్ పాదయాత్ర ప్రస్తావనను ఎద్దేవా చేస్తూ, అధికారంలో ఉన్నప్పుడు ప్రజలను పట్టించుకోని వారు ఇప్పుడు ప్రజల్లోకి వెళ్లడం వెనుక అర్థమేంటని నిలదీశారు. సామాజిక తెలంగాణే లక్ష్యంగా తాను కొత్త రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టానని, అందుకే తనకు అనేక కష్టాలు వచ్చాయని కవిత పేర్కొన్నారు. "అందరికీ అధికారం అందాలని నేను మాట్లాడటం మొదలుపెట్టాకే నాకు సమస్యలు ఎదురయ్యాయి. బీఆర్ఎస్ నన్ను సస్పెండ్ చేసినా, సామాజిక తెలంగాణ సాధించే వరకు నా పోరాటం ఆగదు" అని ఆమె స్పష్టం చేశారు. తన కొత్త పార్టీకి మారోజు వీరన్న అనుచరులు, సీపీయూఎస్ఐ, దళిత బహుజన రాజ్యాధికార సంస్థ



వంటి బహుజన సంఘాలు మద్దతు తెలపడం తనకు కొండంత బలాన్ని ఇస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. వీరన్న అనుచరులు తనతో కలవడమంటే ఇక తమను ఆపే శక్తే లేదని ఆమె ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు చెందిన కొందరు మాజీ ఎమ్మెల్యేలు తనతో టచ్‌లో ఉన్నారని, సమయం వచ్చినప్పుడు వారి పేర్లు బయటపెడతానని బాంబు పేల్చారు. గ్రహగతులు అనుకూలించాలని, ఏదైనా శని అడ్డు ఉంటే తొలగిపోవాలని వారణాసిలో పూజలు చేసినట్లు కూడా ఆమె వెల్లడించారు.

# మహిళాబిల్లు ముసుగులో దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చే కుట్ర

మొదటి పేజి తరువాయి

అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభ్యంతరం చెప్పకుండా మద్దతు ఇస్తుందని రాహుల్‌గాంధీ స్పష్టం చేశారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ బిల్లులపై శుక్రవారం మధ్యాహ్నం లోక్‌సభలో చర్చ సందర్భంగా రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన కీలక కామెంట్స్ చేశారు. ఆ వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. కేవలం అధికారాన్ని శాశ్వతం చేసుకునేందుకే ప్రధాని మోదీ ఈ రాజకీయ వ్యూహాన్ని పన్నారని ఆయన విమర్శించారు. బీజేపీ తమకు లాభం చేకూర్చేలా లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల సరిహద్దులను మార్చుకోవడానికి ప్రయత్నిస్తోందన్నారు. ఈ ప్రయత్నాన్ని 'గెర్రీమాండరింగ్'గా రాహుల్ అభివర్ణించారు. 2029 ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు బీజేపీ ఈ కుట్రకు తెర తీసిందని, నియోజకవర్గాల పటాలను మార్చడం ద్వారా ప్రతిపక్షాల బలాన్ని తగ్గించాలని మోదీ చూస్తున్నారని రాహుల్ ఆరోపించారు. మహిళా రిజర్వేషన్లే ఈ పార్లమెంటు సెషన్ అజెండా అయితే, తాము ఏమాత్రం సంకోచించకుండా ఈ క్షణంలోనే ఆ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదాన్ని పొందిన మహిళా రిజర్వేషన్ చట్టం అమలు విషయంలో కేంద్ర సర్కారుకు సహకరించేందుకు మేం రెడీ. కానీ ఇప్పుడు కేంద్ర సర్కారు తేవాలని చూస్తున్నది మహిళా కోటా బిల్లులా కనిపించడం లేదని రాహుల్ విమర్శించారు. దానితో డీలిమిటేషన్‌కు లింకులు పెడుతున్నారని మండిపడ్డారు. భారతదేశ జాతీయ ఆలోచనా విధానంలో మహిళలు ఒక చోదక శక్తి అని ఆయన అన్నారు. మనమంతా మహిళల జీవితాల ద్వారా ఎంతో ప్రభావితులం అయ్యామని, ఎన్నో విషయాలను నేర్చుకున్నామన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్, జనాభా గణనలతో మహిళా కోటాకు ముడిపెట్టడం సరికాదన్నారు. మహిళా కోటా అమలుకు డీలిమిటేషన్‌తో అసలు సంబంధమే లేదని, దీన్ని వెంటనే అమల్లోకి తేవచ్చని రాహుల్ తెలిపారు. దక్షిణాది, ఈశాన్య, చిన్న రాష్ట్రాలకు అన్యాయం చేసేలా నియోజకవర్గాల పునర్విభజన చేయడం అనేది దేశ వ్యతిరేక చర్య కంటే తక్కువేం కాదన్నారు. కులగణన డేటాను విస్మరించడం ద్వారా ఓబీసీ, దళిత, ఆదివాసీ వర్గాల హక్కులను కేంద్రం దోచుకుంటోందని ('హిస్సా చోరీ') ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఇంద్రజాలికుడు అడ్డంగా దొరికిపోయారు

ప్రధాని మోదీని ఇంద్రజాలికుడితో పోలుస్తూ, ఆయన మ్యాజిక్ ట్రిక్స్ ఇప్పుడు పని చేయడం లేదని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. ఇంద్రజాలికుడు ఇప్పుడు అడ్డంగా దొరికిపోయారు అని ఆయన విమర్శించారు. బాలాకోట్ స్ట్రైక్స్, నోట్ల రద్దు వంటివి గతంలో ప్రధాని చూపిన మ్యాజిక్ ట్రిక్స్ అని వ్యాఖ్యానించారు. ఇప్పుడు డీలిమిటేషన్ బిల్లు ద్వారా దేశ రాజకీయ చిత్రపటాన్ని మార్చాలని మోదీ చూస్తున్నారని కాంగ్రెస్ అగ్రనేత ఆరోపించారు. దేశ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులను చూసి మోదీ ప్రభుత్వం భయపడుతోందని, అందుకే మహిళా రిజర్వేషన్ల ముసుగులో నియోజకవర్గాల పెంపు చేపట్టి తమ బలాన్ని పెంచుకోవాలని చూస్తోందన్నారు. నిజమైన శక్తి ఎప్పుడూ చీకటిలోనే దాగి ఉంటుంది, అది బయటకు కనిపించదని ఒక కథ రూపంలో ఇంద్రజాలికుడి ఉదాహరణను రాహుల్ వివరించారు.

ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం సరికాదు :

ఇక రాహుల్ గాంధీ ప్రధానిని ఇంద్రజాలికుడు అని పిలవడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి పదాలు అసభ్యకరమైన పదజాలం కిందకు వస్తాయన్నారు. ఇక రాహుల్ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని, సభలో గౌరవప్రదమైన భాషను వాడాలని హెచ్చరించారు. చర్చలోని అంశానికి లోబడి మాట్లాడాలని సూచించారు. ఈ క్రమంలో సభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగి, సభ గందరగోళంగా మారింది.

### 16 ఇప్పుడొక చిక్కుముడిలా మారింది

పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ప్రారంభమైన తేదీలోని 16 అనే అంకె ఇప్పుడొక చిక్కుముడిలా మారిందని రాహుల్ అన్నారు. ఈ తేదీ వెనుక ఒక పెద్ద రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రాహుల్ తన ఫోన్‌ను చూసుకుంటూ 16వ తేదీ కోసం ఎదురుచూడండి, ఆ నంబర్ 16లోనే ఈ చిక్కుముడికి సమాధానం ఉందని వ్యాఖ్యానించారు. ఏప్రిల్ 16న ప్రభుత్వం హడావుడిగా మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులను ప్రవేశపెట్టడం వెనుక ఒక రకమైన భయం కనిపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. 2029 ఎన్నికల నాటికి నియోజకవర్గాల మ్యాప్‌ను మార్చే ఉద్దేశంతోనే ఈ 16వ తేదీని ఎంచుకున్నారని రాహుల్ చెప్పారు. ఇవాళ ప్రధాని మోదీ ప్రసంగం శక్తి హీనంగా సాగిందని చెబుతూ, ఈ మొత్తం వ్యవహారమంతా "16" అనే అంకె చుట్టూ తిరుగుతోందని రాహుల్ చేసిన వ్యాఖ్యలు సభలో చర్చనీయాంశమయ్యాయి.

# బీజేపీ బంగ్లా విరోధి- వాళ్లు ప్రజలను వేధించకుండా అడ్డుకుంటా : సీఎం మమత



### బీజేపీపై విమర్శలు గుప్పించిన మమతా బెనర్జీ- బంగ్లా విరోధులు అంటూ కామెంట్

బీజేపీని బంగ్లా విరోధిగా తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, బంగాల్ సీఎం మమతా బెనర్జీ అభివర్ణించారు. తాను ఉన్నంత వరకు బంగ్లా విరోధులైన జమీందార్లు బంగాల్ ప్రజలను వేధించకుండా అడ్డుకుంటూనే ఉంటానని ఆమె తేల్చి చెప్పారు. బంగాల్‌ను, రాష్ట్ర ప్రజల హక్కులను, ఇక్కడి లౌకిక వాతావరణాన్ని, ఐక్యతా స్ఫూర్తిని పరిరక్షించి తీరుతానని దీదీ శపథం చేశారు. రాష్ట్రంలోని లౌకిక వాతావరణాన్ని విచ్ఛిన్నం చేయాలని యత్నించే ప్రతీ శక్తికి వ్యతిరేకంగా పోరాడుతానని మమత వెల్లడించారు. అయితే ఈ పోరాటంలో ఎప్పటిలాగే బంగాల్ ప్రజలంతా తనతో ఉండాలని కోరారు. ఈమేరకు తాను వ్యాఖ్యలు చేసిన ఒక వీడియోను శుక్రవారం ఆమె ట్వీట్ చేశారు. గురువారం రోజు కూచ్ బెహార్ జిల్లాలో ఎన్నికల ప్రచారం సందర్భంగా ఈ కామెంట్స్ చేసినట్లు తెలిపారు.

### సైద్ధాంతికత విషయంలో ఎన్నడూ రాజీపడలేదు

'నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నడూ సైద్ధాంతికత విషయంలో రాజీపడలేదు. నా ప్రయాణమంతా ప్రజలతోనే సాగింది. నా విద్యార్థి రాజకీయాల రోజుల నుంచి మూడుసార్లు సీఎంగా వ్యవహరించినంత వరకు, ప్రజలతో కలిసి ముందుకు సాగాను. ఈవిషయంలో ఇప్పటిదాకా ఏమాత్రం మార్పు జరగలేదు. ఇకపైనా ఎలాంటి మార్పు జరగదు. మా, మాటీ, మనుష్ (అమ్మ, మాతృభూమి, మనుషులు)ను మించి నాకు ఏదీ సంతోషాన్ని ఇవ్వలేదు. మీరే నాకు విలువైన ఆస్తులు. బంగాల్ ప్రజలంతా గడ్డిపై రెండు పువ్వుల' (జోరా ఫూల్) గుర్తుపై విశ్వాసాన్ని ఉంచండి' అని సీఎం మమతా బెనర్జీ కోరారు.

### టీఎంసీ ఎమ్మెల్యే దేవశిష్ కుమార్‌పై ఐటీ రైడ్స్

టీఎంసీ ఎమ్మెల్యే దేవశిష్ కుమార్ నివాసం, ఎన్నికల క్యాంప్ ఆఫీసుల్లో ఆదాయపు పన్ను (ఐటీ) అధికారులు శుక్రవారం సోదాలు చేశారు. కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) భద్రతతో కూడిన ఐటీ అధికారుల రెండు వేర్వేరు టీమ్‌లు ఈ రైడ్స్‌ను ఏకకాలంలో నిర్వహించాయి. ఉదయం 6 నుంచి 6.30 గంటల మధ్య దక్షిణ కోల్‌కతా పరిధిలోని దేవశిష్ కుమార్ నివాసం, ఆఫీసుల్లో ఈ సోదాలు జరిగాయి. ప్రస్తుతం బంగాల్‌లోని రాస్ బెహారీ అసెంబ్లీ స్థానం నుంచి ఎమ్మెల్యేగా దేవశిష్ కుమార్ ఉన్నారు. ఈసారి కూడా మళ్లీ అదే స్థానం నుంచి ఆయన పోటీ చేస్తున్నారు. ఈ స్థానంలో ఏప్రిల్ 29న పోలింగ్ జరగనుంది. రాస్ బెహారీ అసెంబ్లీ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా, ప్రముఖ కాలమిస్ట్ స్వపన్ దాస్‌గుప్తా పోటీ చేస్తున్నారు.

### మమత సుడిగాలి పర్యటన

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. ఇప్పటివరకు ఆమె చాలా అసెంబ్లీ స్థానాల్లో టీఎంసీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు విడతల్లో రాష్ట్రంలో పోలింగ్ జరగనుంది. మే 4న ఓట్లను లెక్కించి ఎన్నికల ఫలితాన్ని ప్రకటిస్తారు. ఈసారి టీఎంసీ, బీజేపీ మధ్యే ప్రధాన పోటీ నెలకొంది. వరుసగా నాలుగోసారి అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో మమతా బెనర్జీ ఉన్నారు. వీలైనన్ని ఎక్కువ అసెంబ్లీ సీట్లను గెల్చుకోవాలనే లక్ష్యంతో బీజేపీ సైతం శ్రమిస్తోంది.

### బీజేపీ దూకుడు - ఫలితాలపై ఉత్కంఠ

బంగాల్ అసెంబ్లీ ఎన్నికల చరిత్రలో బీజేపీకి తొలిసారిగా 2016 అసెంబ్లీ ఎన్నికల్లోనే విజయాలు లభించాయి. ఆ పోల్స్‌లో కమలదళం 3 అసెంబ్లీ సీట్లు కైవసం చేసుకుంది. అప్పట్లో టీఎంసీకి 211, కాంగ్రెస్‌కు 44, సీపీఎంకు 26 సీట్లు వచ్చాయి. ఆశ్చర్యకరంగా 2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి 77 సీట్లను సాధించి ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. ఇక టీఎంసీకి 213, కాంగ్రెస్ - వామపక్ష కూటమికి 0 సీట్లు వచ్చాయి. రాష్ట్ర అసెంబ్లీ చరిత్రలో కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలు ఒక్క సీటు కూడా గెలవకపోవడం ఇదే మొదటిసారి. బంగాల్‌లో మొత్తం 294 స్థానాలు ఉన్నాయి. వీటిలో ఈసారి టీఎంసీ, బీజేపీలకు ఎన్ని సీట్లు వస్తాయనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**- రాష్ట్రతెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**






సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 17 వార్త నిర్భయం రాష్ట్రంలో ఉద్యోగులకు సంబంధించిన దీర్ఘకాలికంగా ఉన్న అనేక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రతెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ఇచ్చిన పిలుపుమేరకు నేడు జిల్లా కేంద్రంలో,=ఇూ వేణు మాధవరావు అలాగే స్థానిక తహశీల్దార్ కృష్ణయ్య వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఇదే విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లాలని కోరడం జరిగింది. తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ(టీజీఈ జేఏసీ) ప్రధాన డిమాండ్లు జూన్ 2వ తేదీ నాటికి పీఆర్సీ అమలు పరచాలి. రిటైరైన ఉద్యోగులకు పెండింగ్ బిల్స్ అన్నీ క్లియర్ చేయాలి. హెల్త్ కార్డ్స్ తక్షణమే అమలు చేయాలి. సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్ విధానంను పునరుద్ధరించాలి. 2004 సెప్టెంబర్ 1వ తేదీకి ముందు నియామకమైన ఉద్యోగులకు ఓపీఎస్ అమలు చేయాలి. పెండింగ్ బిల్లులతో పాటుగా పెండింగ్ డీఏలను విడుదల చేయాలి. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించిన సాధారణ బదిలీలు చేపట్టాలి. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి. ఈ కార్యక్రమంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు మన్నూరు నాగన్న, ట్రెఖూ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు యామ రమేష్, సంఘం జిల్లా అధ్యక్షులు నేరెళ్ల దేవరాజ్, ఖు లాలు , GPO ల సంఘం అధ్యక్షులు బండి వెంకటేశ్వర్లు, జూలకంటి వెంకట్ రెడ్డి, రామకృష్ణ, కృష్ణారెడ్డి సైదులు,తదితరులు పాల్గొన్నారు

# సబ్ జైలు తనిఖీ చేసిన డాక్టర్ సౌమ్య మిశ్రా

సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 17 వార్త నిర్భయం

తెలంగాణ రాష్ట్ర కరాగార శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా శుక్రవారం సూర్యాపేట సబ్ జైల్ ను సందర్శించి తనిఖీ చేశారు. జైలు పరిసరాల పరిశుభ్రత, ఖైదీలకు అందుతున్న ఆహారం, వైద్య సదుపాయాలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైదీల సమస్యలు, అవసరాలు గురించి వివరాలు తెలుసుకున్నారు. జైలులో ఉన్న ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించిన డీజీ, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, అవసరమైన మందులు సరిపడా నిల్వ ఉంచాలని సూచించారు. అదే విధంగా, జైలులో భద్రతా లోపాలు ఎక్కడైనా ఉన్నాయా అనే అంశాన్ని కూడా పరిశీలించి, సీసీటీవీ వ్యవస్థలు సక్రమంగా పనిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జైలు పరిపాలనలో పారదర్శకత ఉండాలని, ఖైదీలకు మానవీయ విధానంలో వ్యవహరించాలని డాక్టర్ సౌమ్య మిశ్రా స్పష్టం చేశారు. ఖైదీల పునరావాసానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని సూచించారు. ఈ తనిఖీలో కారాగార శాఖ అధికారులు, హైదరాబాద్ రేంజ్ డీఐజీ ప్రిజన్స్ డా. డి. శ్రీనివాస్,నల్గొండ డి ఎస్ జె ఏ ఆర్. శోభన్ బాబు, సూర్యాపేట సబ్ జైల్ సూపరింటెండెంట్ బి. సుధాకర్, పాల్గొన్నారు.




# కదం తొక్కిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు

సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 17 వార్త నిర్భయం సూర్యాపేట: దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీజీఇ జేఏసి తెలంగాణ ఉద్యోగ, గెజిటెడ్ అదికారుల, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల జాయింట్ యక్షన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నల్లబ్యాడ్జీలు ధరించి మండుటెండను సైతం లెక్క చేయకుండా మధ్యాహ్న భోజన సమయంలో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీజీఇ జేఏసి ప్రోగ్రాం కన్వీనర్ మట్టపల్లి రాధాక్రిష్ణ, టీజీఈ జేఏసి జిల్లా చైర్మన్ ఎస్.కె. జానిమియా, సెక్రటరీ జనరల్ భూపాల్, అడిషనల్ సెక్రటరీ జనరల్ తంగెళ్ల జితెందర్ రెడ్డిలు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న నాలుగు ప్రధాన సమస్యల పరిష్కారం కోసం టీజీఈ జేఏసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా మండల, డివిజన్, జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసనలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. పీఆర్సీ ఏర్పాటై 30 నెలలు పూర్తయినందున ప్రభుత్వ ఉద్యోగులకు 51శాతం ఫిట్మెంట్ తో తెలంగాణాలో 2వ పీఆర్సీ అమలు చేయాలన్నారు. పీఆర్సీ గడువు పొడిగించవద్దని వెంటనే పీఆర్సీ నివేదిక తెప్పించి జూన్ 2 లోపు పీఆర్సీ అమలు చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం రూ 700ల కోట్ల పెండింగ్ బిల్లులు విడుదల చేసినప్పటికి రాష్ట్రంలో నెలకు సగటున 600ల మంది ఉద్యోగులు రిటైర్ అవుతుండగా బకాయిలు బారీగా పేరుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏక మొత్తంగా పెండింగ్ లో ఉన్న రూ 1300ల కోట్లను వెంటనే విడుదల చేసి పెన్షనర్ల కుటుంబాల ఇబ్బందులను తొలగించాలన్నారు. కొత్త ఇహెచ్ఎస్ స్కీం విధి విదానాలను వెంటనే రూపొందించి మే 1నాటికి ఉద్యోగులు, పెన్షనర్లకు వైద్య సేవలు అందించేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.. అలాగే రాష్ట్రంలో కాంట్రీబ్యూషన్ పెన్షన్ ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్దరించాలని 1.9.2004కు ముందు




నోటిపికేసన ద్వారా నియమతులైన ఉద్యోగులకు వెంటనే పాత పెన్షన్ స్కీం అమలు చేయాలని వీటితో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న 64 అంశాలను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రబుత్వం వెంటనే స్పందించి తమ ప్రధాన సమస్యలను పరిష్కరించని పక్షంలో టీజీఇ జెఏసి తదుపరి కార్యాచరణను ప్రకటిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిజిఇ జేఏసీ కో చైర్మన్లు సోమయ్య,ఆకాష్ వర్మ, అంజయ్య,కృష్ణారెడ్డి,వి వెంకటేశ్వర్లు,రాంబాబు,జహంగీర్ శ్రీనివాస్, సేక్రటరీ దున్న శ్యామ్, రవికుమార్,యాదగిరి, వెంకటయ్య, గెజిటెడ్ లెక్చరర్ల సంఘం కార్యదర్శి సిహెచ్. క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్న కు సర్వత్రా ప్రశంసలు

**- టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్**

**- టిఆర్పీ ఆధ్వర్యంలో తీన్మార్ మల్లన్న చిత్రపటానికి పాలాభిషేకం**



సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 17 వార్త నిర్భయం

సూర్యాపేట: కుల గణన ద్వారానే సింహ భాగం ఉన్న బీసీలకు న్యాయం జరుగుతుందని అనేక సందర్భాల్లో పాలకుల దృష్టికి టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీసుకెళ్లారని, కులగణన వివరాల విడుదలపై తీన్మార్ మల్లన్న కు సర్వత్రా ప్రశంసలు వినిపిస్తున్నాయని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. తీన్మార్ మల్లన్న కృషివలనే పాలకులు కులగణను విడుదల చేయడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్ లోని పూలే విగ్రహం వద్ద తీన్మార్ మల్లన్న చిత్రపటానికి శుక్రవారం టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ తో పాటు నాయకులు పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కులగణన అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రాధాన్యంగా తీసుకువచ్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కృషిని బహుజన వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కులగణన తప్పనిసరి అని తెలిపారు. కులగణన ద్వారా వెనుకబడిన వర్గాల అసలు పరిస్థితి వెలుగులోకి వచ్చి, వారికి తగిన విధంగా విద్యా, ఉద్యోగులపరంగా ప్రభుత్వ పథకాలు అమలు చేయడానికి మార్గం సుగమం అవుతుందని పేర్కొన్నారు. తీన్మార్ మల్లన్న ఈ అంశాన్ని బలంగా ముందుకు తీసుకెళ్లడం ద్వారా సామాజిక న్యాయం సాధనకు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. ఆయన చేసిన పోరాటం వల్లే ఈ రోజు కులగణనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు గడిచినాగానీ 60 శాతం ఉన్న బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో పూర్తిస్థాయి రిజర్వేషన్లు అమలు కాక అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్కువ శాతం ఉన్న అగ్రవర్ణాలే అధికారాన్ని చలాయిస్తూ బహుజన కులాల్ని ఓట్లు వేసే యంత్రాలుగా వాడుకుంటున్నారని దయ్యబట్టారు. కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మహిళా విభాగం స్టేట్ వర్కింగ్



ప్రెసిడెంట్ బెల్లంకొండ నీరజ గౌడ్, జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కొన్నె మంజుల గౌడ్, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు చాంద్ పాషా,పట్టణ అధ్యక్షులు కుంభం నాగరాజు,ఉపాధ్యక్షురాలు వర్రె కవిత ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్ కవిత,ఆత్మకూరు ఎస్ మండలాధ్యక్షుడు బొల్లె సైదులు, పెన్ పహాడ్ మండలధ్యక్షుడు ఆవుల అంజయ్య యాదవ్,కుంభం వెంకన్న యాదవ్, సూపర్ సైదులు, వెంకటేష్,నేలచర్ల మధు ప్రజాపతి,లింగాల సైదులు, ఛాంప్లా, ఉపేందర్, బోడపట్ల మధు గౌడ్,వెంకన్న, రఘు మోహన్, గట్టు గోపి, సుమన్, దీప మాల,మహేష్, తదితరులు పాల్గొన్నారు



# కేసారం లో బేతెస్థ మందిర ప్రతిష్ట

**- వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ - కరుణ శ్రీ**

**- ప్రారంభకులు కేసారం గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ గౌడ్**



సూర్యాపేట బ్యూరో ఏప్రిల్ 17 వార్త నిర్భయం

సూర్యాపేట రూరల్ మండల కేంద్రం కేసారం గ్రామ పరిధిలో బేతెస్థ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో 14 వ బ్రాంచ్ సంఘము నకు ముఖ్య అతిధులుగా పాస్టర్ బి.యస్.రూబెన్, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ప్రార్థన చేయగా గ్రామ సర్పంచ్ రేఖ రమణ సతీష్ రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ దేవుని మందిరము ప్రారంభం చేయడం పట్ల సంతోషం గా వున్నదని, చర్చ్ ముందు వీధి లైట్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం బిషప్ దుర్గం హెప్సిబా (కరుణ శ్రీ ) ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు సేవా చేయడం గొప్ప భాగ్యమని, ఈ మందిరం 14 వ బ్రాంచ్ సంఘము అనీ ఈ మందిరం ద్వారా గ్రామస్తులకు దేవుని ఆశీస్సులు పొందాలని అందరు సంతోషంగా ఉండాలని ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ కార్యక్రమం లో సభాధ్యక్షులు ఏర్పుల క్రిస్టోఫర్,బిషప్ ముల్లంగి జాకబ్ రాజు, చార్లెట్ ఆనాధ పిల్లల ఆశ్రమం వ్యవస్థాపకులు జాటోత్ దేవిడ్ రాజు, పాస్టర్ జయంత్ గజ్వెల్,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు జలగం జేమ్స్, రూరల్ అధ్యక్షులు యల్క ప్రభాకర్,బొక్క ఏలీయా రాజు తదితరులు పాల్గొన్నారు



## ఉస్మానియాలో పీజీ వైద్య విద్యార్థి సురేష్ అనుమానాస్పద మృతి

## పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించిన రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి

**ప్రభుత్వ నిర్లక్ష్యంపై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మండిపాటు**



జడ్చర్ల ఏప్రిల్ 17 వార్త నిర్భయం జడ్చర్ల మండలం పలుగుగడ్డ తండాకు చెందిన పేద గిరిజన పీజీ వైద్య విద్యార్థి సురేష్ ఉస్మానియా మెడికల్ కాలేజీలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తీవ్ర విషాదం నింపింది. గురువారం పలుగుగడ్డ తండాలో సురేష్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి, బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, “ఎంతో కష్టపడి చదివి ఎస్వీఎస్ కాలేజ్‌లో ఎంబీబీఎస్, ఉస్మానియాలో పీజీ సీటు సాధించిన సురేష్ ఇలా చనిపోవడం బాధాకరం. పేద గిరిజన విద్యార్థి చనిపోతే మెడికల్ కాలేజ్ సిబ్బంది, ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరం. ఇది ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం” అని మండిపడ్డారు. సురేష్ మృతిపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని లక్ష్మారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,మండల పార్టీ అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, ఇంతియాజ్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## ఇసుక అక్రమార్కులపై అధికారుల ఉక్కుపాదం.

చెన్నూర్ వాగులో పట్టుబడ్డ జెసిబి, ట్రాక్టర్!



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 17: (వార్త నిర్భయం) మండల గోపాల్పేట మండల పరిధిలోని చెన్నూర్ వాగులో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి:గ్రామ పాలనా అధికారి (ఎ=ూ) ఇరుగదిండ్ల సురేష్ కుమార్‌కు అందిన సమాచారం మేరకు, శుక్రవారం మధ్యాహ్నం 1 గంట సమయంలో చెన్నూర్ వాగు సమీపంలో తహశీల్దార్ ఆదేశాలతో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఎటువంటి అనుమతులు లేకుండా వాగు నుండి జెసిబి (జీజదీ) ద్వారా ట్రాక్టర్‌లోకి ఇసుకను లోడ్ చేస్తున్నట్లు గుర్తించారు. అధికారులు వాహనాలను నిలిపివేసి పత్రాలను కోరగా, డ్రైవర్ల వద్ద ఎటువంటి అనుమతులు లేవని తేలింది. యజమాని పుల్లయ్య ఆదేశాల మేరకు ఇసుక తరలిస్తున్నట్లు నిందితులు అంగీకరించారు. పట్టుబడిన వారిలో సింగాయిపల్లికి చెందిన జెసిబి డ్రైవర్ పాంపురం రాము (32), గోపాల్‌పేటకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఓర్సు శివకుమార్ (23) ఉన్నారు. విశేషమేమిటంటే, పట్టుబడిన జెసిబి మరియు ట్రాక్టర్‌కు ఎటువంటి రిజిస్ట్రేషన్ నంబర్లు లేకపోవడం గమనార్హం. విఆర్ఓ సురేష్ కుమార్ ఫిర్యాదు మేరకు గోపాల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాల భారీ నిరసన



ఎడంపల్లి ఏప్రిల్ 17(వార్త నిర్భయం) బోధన్: తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం (డిజిఈ జేఏసీ) ఆధ్వర్యంలో పలు సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ వికాస్ మహతోకు వినతి పత్రం అందజేస్తూ.. ప్రధానంగా 51 శాతం ఫిట్మెంట్‌తో పీఆర్సీ (బి ఆర్ సి) అమలు చేయాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందరికీ మెరుగైన హెల్త్ కార్డులు వర్తింపజేయడంతో పాటు, సిపిఎస్ (సిపిఎస్) విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓ పి ఎస్) పునరుద్ధరించాలని, అలాగే 1-9-2004 కంటే ముందు నియామక ప్రక్రియ ప్రారంభమైన వారికి కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాత పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి .జి.ఈ. జేఏసీ.అధ్యక్షులు కార్తీక్, టి ఆర్ .ఎస్. ఏ .బాధ్యులు విట్టల్, పీ. ఆర్. టి .యు.నాయకులు శంకర్, థామస్, ఎస్. టి. యు.నాయకులు నెమలి సంజీవ్, సలీం, పెన్షనర్ల సంఘ అధ్యక్షులు రాజేశ్వరరావు, టి .ఎన్ .జి. ఓ.నాయకులు సాయిలు, శ్వేతతో పాటు సుమారు 100 మంది వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి: టీజీ జేఏసీ

### జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు చేయాలని జడ్చర్ల తహసీల్దార్‌కు వినతి

జడ్చర్ల, ఏప్రిల్ 17: వార్త నిర్భయం

జడ్చర్ల ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఎంప్లాయిస్ టీచర్స్ అండ్ పెన్షనర్స్ ట్రాన్సాక్షన్ కమిటీ (టీజీ జేఏసీ) డిమాండ్ చేసింది. గురువారం జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జడ్చర్ల ఎమ్మార్వో నర్సింగ్ రావుకు టీజీ జేఏసీ నేతలు సమర్పించారు. ఈ సందర్భంగా టీజీసీపీఎస్ఈయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సందీప్ పులిజ్వాల మాట్లాడుతూ, జూన్ 2వ తేదీ నాటికి నూతన పీఆర్సీని అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. వినతి పత్రం లో పీఆర్సీ ఒ డీఏ జూన్ 2 నాటికి పీఆర్సీ అమలు, పెండింగ్ డీఏల విడుదలచేయాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులు పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ తక్షణమే చేయాలని పేర్కొన్నారు. ఓపీఎస్ పునరుద్ధరణ సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. వీఆర్ఏల సమస్య 61 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసత్వ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలిఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం కావాలి.




సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ డిమాండ్లను నెరవేర్చాలి” అని సందీప్ పులిజ్వాల పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జీపీఓ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగాధర్, తిరుపతయ్య తోపాటు పలువురు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రూ.600 కోట్లతో జడ్చర్ల బైపాస్ రోడ్డు నిర్మాణం ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి

### జడ్చర్లకు ట్రాఫిక్, రూరల్ పోలీస్ స్టేషన్లు కావాలి

### డీజీపీ శివధర్ రెడ్డి కి ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి



జడ్చర్ల, ఏప్రిల్ 17 వార్త నిర్భయం ఎమ్మెల్యేగా ప్రజలందరినీ కాపాడుకోవడానికి రూల్స్ ఫాలో కావాలా? లేకపోతే మరో సారి ఎమ్మెల్యే కావడానికి రూల్స్ పక్కన పెట్టి మీరందరూ చెప్పేది వినాలా? అనే విషయం గురించి ఒక్కసారి ఆలోచించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ప్రజలను సూటిగా ప్రశ్నించారు. జడ్చర్ల పట్టణంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి రూ.600 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం త్వరలోనే జరగనుందని ఎమ్మెల్యే వెల్లడించారు. జడ్చర్లకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, రూరల్ పోలీస్ స్టేషన్లను కూడా మంజూరు చేయాలని డీజీపీ శివధర్ రెడ్డి ని కోరారు. అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం జడ్చర్ల పట్టణంలోని చంద్ర గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైన ఈ కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను గురించి తనకు అనేక మంది నుంచి ఫోన్లు వస్తుంటాయని చెప్పారు. తమ బంధువు తాగి వాహనం డ్రైవ్ చేస్తూ, రోడ్డు ప్రమాదంలో చనిపోయాడని, అయితే పోస్ట్ మార్టం నివేదికలో అతను తాగలేదని రిపోర్టు రాయిస్తారా? అని కొంత మంది అడుగుతుంటారని తెలిపారు. అలాగే ఆటోలో ఓవర్ లోడ్ తో వెళ్తున్నప్పుడు పోలీసులు పట్టుకుంటే వారికి ఫైన్ వేయకుండా విడిపించమని కొందరు అడుగుతుంటారని, నలుగురు కూర్చోవాల్సిన ఆటోలో 14 మంది కూర్చొంటే, అలాంటి ఆటోలకు ప్రమాదాలు జరిగితే అందరూ చనిపోతారని కూడా ఆలోచించరని అన్నారు. అయితే తాను రూల్స్ కు ప్రాధాన్యత ఇచ్చి ఈ పనులు చేయకపోతే మా ఎమ్మెల్యే ఇంత చిన్న పనులు కూడా చేయించలేకపోయారని విమర్శిస్తారన్నారు. అయితే ప్రజలందరినీ కాపాడుకోవడానికి తాను రూల్స్ ఫాలో కావాలా,



లేకపోతే మరోసారి ఎమ్మెల్యే కావడానికి రూల్స్ ను అతిక్రమించి మీరు చెప్పేది వినాలా అనే విషయం గురించి ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని కోరారు. ట్రాఫిక్ నిబంధనలు మన ప్రాణాలను కాపాడటం కోసమే పెట్టారని వాటిని పాటించకపోతే ఎలాగని ప్రశ్నించారు. పదహారేళ్ల వయస్సు ఉన్న వారికి వితవుట్ గేర్ లైసెన్స్ ఇస్తారని, 18 ఏళ్లు నిండిన వారికి విత్ గేర్ లైసెన్స్ ఇస్తారని గుర్తు చేసారు. అయితే కొంత మంది పన్నెండు, పధ్నాలుగేళ్ల కూడా నిండని పిల్లలు వాహనాలు నడుపుతుంటారని, వాహనంలో తామొక్కరే కాకుండా ట్రిబుల్ రైడింగ్ కూడా చేస్తుంటారని, కొంత మంది పిల్లలు వాహనాలను అత్యంత వేగంగా నడుపుతూ తన వాహనాన్ని కూడా ఓవర్ టేక్ చేసి వెళ్లడాన్ని గమనించానని చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో తమ పిల్లలకు చిన్న వయస్సులో వాహనాలు ఇవ్వకుండా చూడాల్సిన తల్లిదండ్రులే తమ పిల్లలు చిన్న వయస్సులోనే వాహనాలు నడుపుతున్నారని మురిసిపోవడం ఎంత వరకు సమంజసమని అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. అలాగే నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపడం కూడా సరికాదన్నారు. జడ్చర్ల మీదుగా బెంగుళూరు జాతీయ రహదారి (హైవే 44), రాయచూరు-కోదాడ జాతీయ రహదారి ( హైవే 167) వెళ్తున్నాయని ఈ కారణంగా ఇక్కడ వాహనాల రద్దీ ఎక్కువగా ఉన్న కారణంగా తరుచుగా రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతుంటాయని చెప్పారు. బెంగుళూరు హైవే పై ముదిరెడ్డిపల్లి నిత్యం ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ అని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొనే జడ్చర్లకు బైపాస్ రోడ్డు ఇవ్వాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరడం జరిగిందని, రూ.600 కోట్ల వ్యయంతో జడ్చర్ల బైపాస్ కూడా రూపుదిద్దుకోనుందని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. అలాగే జడ్చర్ల పట్టణంలో వాహనాల రద్దీని నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న జడ్చర్ల కు రూరల్ పోలీస్ స్టేషన్ ను కూడా మంజూరు చేయాలని డీజీపీ శివధర్ రెడ్డికి అనిరుధ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఆలూరు వద్ద పోలీస్ చెక్ పోస్ట్ ను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజీపీ శివధర్ రెడ్డితో పాటుగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్పీ జానకి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆత్మ గౌరవాన్ని తక్కువ చేస్తే ఊరుకోం

### డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి

### తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి అధ్యక్షులు.



వనపర్తి బ్యూరో ఏప్రిల్ 17 (వార్త నిర్భయం) ఈనెల 16 17 18 తేదీలలో పార్లమెంట్ లో డీలిమిటేషన్, మహిళా బిల్లు కోసం ప్రత్యేక సమావేశాలు నడుస్తున్న సందర్భంలో కర్ణాటక బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పాకిస్తాన్ విభజనతో పోల్చి తెలంగాణ సమాజాన్ని, అమరవీరుల త్యాగాలను కించపరిచారని తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిగారు ధ్వజమెత్తారు. భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు దేశ ఆర్థిక స్థితిని సరిచేస్తూ దేశ ప్రజలు ఆకలి చావులు చావొద్దని కొత్త వంగడాలను కనుగొని ఆకలి చావులను అదుపు చేయడంలో కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని అన్నారు. దేశంలో గుండుసూది కూడా దొరకని స్థితి నుంచి ఈరోజు అంతరిక్షంలోకి వెళ్లే స్థాయికి కాంగ్రెస్ పార్టీ కృషి వల్లనే అని అన్నారు. చిన్న రాష్ట్రాల ఏర్పాటుకు బిజెపి మద్దతు అని బిజెపి పార్టీ 1997 కాకినాడ తీర్మానం లో ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అని ఓట్లు అడిగిన బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఛత్తీస్‌గఢ్ , ఉత్తరఖండ్, ఝార్ఖండ్ రాష్ట్రాలను ఏర్పాటు చేయగలిగిందే కానీ ఆంధ్ర రాష్ట్రంలో పార్టీ మనుగడ కష్టమని భావించి తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వకుండా కాలం గడిపారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం తెలంగాణ ప్రజలు చేస్తున్న నిరంతరమైన పోరాటాన్ని, తెలంగాణ అమరవీరుల త్యాగాలను చూసి చెలించిన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ గారు ప్రజాస్వామ్య బద్దంగారాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తా అని మాట ఇచ్చినప్పుడు కొంతమంది కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఏర్పాటు చేస్తే ఏ ఒక్క రాష్ట్రంలో నైనా పార్టీ మనుగడ కష్టమని చెప్పిన ఇచ్చిన మాట తప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియా గాంధీ గారు అని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఆంధ్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా కనుమరుగు అయ్యిందని ఇప్పుడిప్పుడే ఆ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వైయస్ షర్మిల నాయకత్వంలో పార్టీ బలపడుతుందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు పార్లమెంట్ సాక్షిగా తల్లిని చంపి బిడ్డకు జీవం పోసారని ఆనాడు మోడీ గారు అన్నారు నేడు తేజస్వి సూర్య ఆంధ్ర తెలంగాణ రాష్ట్రల విభజనను పాకిస్థాన్ తో పోల్చి అవమానించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీ తరఫున ఎనిమిది మంది ఎంపీలు ఉండి కూడా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి, తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా వాళ్ల నాయకులు మాట్లాడిన నోరు మెదపకుండా ఉండటానికి మిమ్మల్ని ప్రజలు పార్లమెంట్ కు పంపలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అవమానిస్తున్న బిజెపి పార్టీని రాష్ట్రం నుంచి తరిమి కొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ యే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేది కూడా కాంగ్రెస్ పార్టీ యే అని ఆదిత్య రెడ్డి గారు తెలిపారు.

# ‘పునర్విభజన ఎమ్మెల్యేల సీట్లు వరం,

### ఎంపీ సీట్లే శాపం -

### దక్షిణాది గొంతు మూగబోతుందా?’

### పార్లమెంట్‌లో మన సీట్లు తగ్గితే మనకు నిధులు ఎవరిస్తారు?”

### శాతం సమానం అయినా, సంఖ్యలో వ్యత్యాసం.




హైదరాబాద్ ఏప్రిల్ 18 (కాడే పాగు అశోక్ వార్త నిర్భయం ఎడిటర్)

కేంద్రం 2026 తర్వాత చేపట్టబోయే నియోజకవర్గాల పునర్విభజనపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. కొత్తగా ఎమ్మెల్యే సీట్లు పెరగడం వల్ల స్థానికంగా ప్రజలకు మేలే జరిగినా, ఎంపీ సీట్ల పెరుగుదల మాత్రం రాజకీయంగా దక్షిణాదికి ముమ్మాటికీ పెద్ద నష్టమేనని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### అసలు లెక్క తేడా ఇక్కడే ఉంది

ప్రస్తుతం తెలంగాణలో 17 లోక్‌సభ సీట్లు ఉండగా, ఉత్తరప్రదేశ్‌లో 80 సీట్లు ఉన్నాయి. అంటే రెండింటి మధ్య వ్యత్యాసం 63 సీట్లు. కేంద్రం ప్రతిపాదన ప్రకారం అన్ని రాష్ట్రాల్లో 50 శాతం సీట్లు పెంచితే తెలంగాణలో సీట్లు 26కు చేరుతాయి. అదే సమయంలో యూపీలో ఆ సంఖ్య 120కి ఎగబాకుతుంది. అప్పుడు రెండు రాష్ట్రాల మధ్య వ్యత్యాసం 63 నుంచి కాస్తా 94కు చేరుతుంది. బీజేపీ నేతలు ‘అన్ని రాష్ట్రాల్లో సమానంగా 50% పెంచుతున్నాం’ అని సమర్థించుకున్నా, లాజిక్ మిస్ అయ్యేది ఇక్కడే. శాతం సమానం అయినా, సంఖ్యలో వ్యత్యాసం భారీగా పెరిగి ఉత్తరాది ఆధిపత్యం మరింత బలపడుతుంది.

### అసలు ప్రమాదం మ్యాజిక్ ఫిగర్‌లో

ప్రస్తుతం లోక్‌సభలో మొత్తం 545 సీట్లు ఉండగా ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మ్యాజిక్ ఫిగర్ 273. కొత్తగా సీట్లు 850కి పెంచితే మ్యాజిక్ ఫిగర్ 426కు చేరుతుంది.

అంచనాల ప్రకారం కొత్తగా పెరగనున్న సీట్లలో ఉత్తరాది రాష్ట్రాల వాటానే 650 దాటుతుంది. అంటే దక్షిణాది రాష్ట్రాలతో సంబంధం లేకుండానే, కేవలం ఉత్తరాదిలో వచ్చే మెజారిటీతోనే కేంద్రంలో అధికారం చేపట్టే పరిస్థితి వస్తుంది.

### దక్షిణాది వాయిస్‌కు గండి

ఇది జరిగితే దక్షిణాది ఓటర్ల తీర్పుకు, దక్షిణాది రాజకీయ ప్రయోజనాలకు విలువ లేకుండా పోతుంది. ప్రజాస్వామ్య స్ఫూర్తికే ఇది విరుద్ధం. రానున్న రోజుల్లో కేంద్ర బడ్జెట్‌లో దక్షిణాదికి కేటాయింపులు, పన్నుల్లో వాటా భారీగా తగ్గే ప్రమాదం ఉంది. దీంతో ఉత్తరాది-దక్షిణాది మధ్య ప్రాంతీయ అసమానతలు మరింత పెరుగుతాయి.

### దక్షిణాది సీఎంలు సై

ఈ అంశంపై ఇప్పటికే తెలంగాణ, తమిళనాడు ముఖ్యమంత్రులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా కంట్రోల్ పాటించినందుకు శిక్షించడమే అవుతుందని, కేంద్రంపై పోరాటానికి సిద్ధమని ప్రకటించారు. మిగతా దక్షిణాది రాష్ట్రాలు ఎలా స్పందిస్తాయో చూడాలి. “డీలిమిటేషన్‌కి వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలు కలిసి ఫ్రంట్ ఏర్పాటు చేస్తాయా?”

# తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్.. చిన్నారులకు షుగర్ వ్యాధి ముప్పు.. ఇలా చేస్తే వెంటనే..




గతంలో పెద్దవారికి మాత్రమే వచ్చే డయాబెటిస్, ఇప్పుడు మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చిన్నారులను వెంటాడుతోంది. కేవలం 8-10 ఏళ్ల పిల్లల్లోనూ ఊబకాయం, డయాబెటిస్ లక్షణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. స్క్రీన్ టైమ్ పెరుగుదల, ప్రాసెస్డ్ ఫుడ్ వినియోగం, నిద్రలేమి, జన్యువులు దీనికి ప్రధాన కారణాలు. సరైన చర్యలతో ఈ ప్రమాదకర పరిస్థితిని నివారించవచ్చు. తల్లిదండ్రులకు బిగ్ అలర్ట్.. చిన్నారులకు షుగర్ వ్యాధి ముప్పు.. ఇలా చేస్తే వెంటనే..గతంలో 40 ఏళ్లు దాటిన వారికి మాత్రమే వస్తుందనుకున్న డయాబెటిస్ ఇప్పుడు దేశంలోని చిన్నారులను వణికిస్తోంది. షాకింగ్ ఏమిటంటే.. కేవలం 8, 9, 10 ఏళ్ల పిల్లల్లోనూ ఊబకాయం, ప్రీడయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ లక్షణాలు బయటపడడం ఆందోళన కలిగిస్తుంది. మారిన మన జీవనశైలి, ఫుడ్ అలవాట్లు, ఎక్కువ స్క్రీన్ సమయం, మన జన్యువులే ఈ పెను మార్పుకు కారణమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతీయ పిల్లలు ఎదుర్కొంటున్న ఈ షుగర్ సునామీపై పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం. బాల్య ఊబకాయం ఎందుకు పెరుగుతోంది? సీనియర్ శిశువైద్యుడు డాక్టర్ రవి మాలిక్ ప్రకారం.. గత దశాబ్దంలో భారతీయ పిల్లల జీవన విధానం పూర్తిగా మారిపోయింది. తక్కువ శారీరక శ్రమ, అల్ట్రా-ప్రాసెస్ చేసిన ఆహారాల వినియోగం పెరగడం, ఎక్కువ స్క్రీన్ సమయం %-% ఇవన్నీ కలిసి ఈ ఆరోగ్య సంక్షోభానికి కారణమవుతున్నాయి. విషపూరిత కేలరీల దాడిఎక్కువ కేలరీలునేటి పిల్లలు ఎక్కువగా ప్యాక్ చేసిన స్నాక్స్, ఫాస్ట్ ఫుడ్, చక్కెర కలిపిన డ్రింక్స్ తీసుకుంటున్నారు. వీటిలో పోషకాలు తక్కువ, కేలరీలు చాలా ఎక్కువ. ఇలాంటి ఆహారం శరీరంలో చక్కెరను నియంత్రించే ఇన్సులిన్ హార్మోన్ సరిగ్గా పనిచేయకుండా చేస్తుంది. స్క్రీన్ టైమ్‌వీడియో గేమ్‌లు, ఆన్‌లైన్ క్లాసులు, మొబైల్ రీల్స్ చూడటం వంటి వాటికి ఎక్కువ సమయం కేటాయించడం వల్ల ఆరుబయట ఆడుకునే సమయం పూర్తిగా తగ్గిపోయింది. శారీరక శ్రమ తగ్గితే, జీవక్రియ దెబ్బతిని, బరువు త్వరగా పెరుగుతారు. సరైన నిద్ర లేకపోవడంపిల్లలకు ఆరోగ్యకరమైన నిద్ర చాలా అవసరం. రాత్రిళ్లు ఆలస్యంగా పడుకోవడం లేదా నిద్ర పట్టకపోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ఇది పొట్ట చుట్టూ కొవ్వును పెంచి, చిన్న వయసులోనే షుగర్ వ్యాధి వచ్చే ప్రమాదాన్ని పెంచుతుంది. జన్యువులుజిమన భారతీయ పిల్లలకు సహజంగానే పొట్ట చుట్టూ కొవ్వు పెరుగుతంది. పాశ్చాత్య పిల్లలతో పోలిస్తే, తక్కువ బరువు పెరిగినా కూడా వీరికి ఇన్సులిన్ నిరోధకత త్వరగా వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న బరువు పెరుగుదల కూడా ప్రీడయాబెటిస్‌కు దారితీయవచ్చు. ఒత్తిడికి ఆహారంచదువుల ఒత్తిడి, తల్లిదండ్రులతో గడిపే సమయం తగ్గడం వంటి కారణాల వల్ల చాలా మంది పిల్లలు తమ భావోద్వేగాలను నియంత్రించుకోవడానికి చక్కెర లేదా ఉప్పగా ఉండే స్నాక్స్ తింటూ ఉంటారు. హెచ్చరిక సంకేతాలుమీ పిల్లల్లో అధిక బరువు ఉంటే లేదా ఈ కింది లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి:తరచుగా అలిసిపోవడం. ముఖ్యంగా బొడ్డు చుట్టూ కొవ్వు పెరగడం. మెడ, చంకల చుట్టూ చర్మం నల్లగా మారడం. మామూలు కంటే ఎక్కువ దాహం లేదా ఆకలి వేయడం. ఆటల పట్ల ఆసక్తి తగ్గడం. తీసుకోవాల్సిన చర్యలుఈ ప్రమాదకరమైన పరిస్థితిని ఎదుర్కోవడానికి తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలి. క్రీడలు తప్పనిసరి: రోజుకు కనీసం 45 నుంచి 60 నిమిషాలు ఆరుబయట పరిగెత్తడం, సైకిల్ తొక్కడం, ఆటలు ఆడటం తప్పనిసరి చేయాలి. ప్రాసెస్ ఫుడ్: చిప్స్, బిస్కెట్స్, చాక్లెట్లకు బదులు పండ్లు, నట్స్, పెరుగు, ఇంట్లో చేసిన ఆరోగ్యకరమైన స్నాక్స్ ఇవ్వాలి. డ్రింక్స్: సోడా, ఎనర్జ డ్రింక్స్ వంటి వాటికి బదులు నీరు మాత్రమే తాగేలా ప్రోత్సహించాలి. సరైన నిద్ర: రాత్రి 10 గంటల కంటే ముందే పిల్లలు పడుకునేలా కచ్చితమైన సమయాన్ని పాటించాలి. క్రమం తప్పకుండా పిల్లల బరువు, రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్‌ను పరీక్షించుకోవాలి. సరైన ఆహారం, చురుకైన జీవనం, సకాలంలో వైద్య సలహాతో ఈ సమస్యను పరిష్కరించవచ్చని వైద్యులు భరోసా ఇస్తున్నారు. నేటి ఆరోగ్యకరమైన అలవాట్లే రేపటి తరానికి మంచి భవిష్యత్తును అందిస్తాయి.

### ఒక్క దెబ్బతో గుట్ట లాంటి పొట్ట మటాష్..

### పెరుగుతో ఇవి కలిపి తింటే కొవ్వు వెన్నలా కరుగుతుందట..



చాలా మంది తమ పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. కానీ వారు ఎంత ప్రయత్నించినా, వారు ఆశించిన ఫలితాలను పొందలేరు. అటువంటి పరిస్థితిలో, వ్యాయామంతో పాటు కడుపు - నడుము చుట్టూ కొవ్వును తగ్గించే కొన్ని ఆహారాలను తినడం ప్రారంభించడం చాలా ముఖ్యం. పెరుగు సహాయంతో, మీరు బరువు తగ్గడమే కాకుండా అనేక ఇతర శరీర సమస్యలను కూడా నయం చేయవచ్చు.. ప్రస్తుత కాలంలో చాలా మంది అధిక బరువు (ఊబకాయం) తో బాధపడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో పెరుగుతున్న బరువును తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. మంచి జీవనశైలిని అవలంభించడంతోపాటు.. మంచి డైట్ పై దృష్టిసారిస్తారు. కానీ, చివరకు వారు ఎంత ప్రయత్నించినా, ఆశించిన ఫలితాలను పొందలేరు. అటువంటి పరిస్థితిలో, వ్యాయామంతో పాటు కడుపు, నడుము చుట్టూ కొవ్వును తగ్గించే కొన్ని ఆహారాలను తినడం ప్రారంభించడం చాలా ముఖ్యం. పెరుగు సహాయంతో, మీరు బరువు తగ్గడమే కాకుండా అనేక ఇతర శరీర సమస్యలను కూడా నయం చేసుకోవచ్చంటున్నారు డైటీషియన్లు.. ఎలాగో ఈ కథనంలో తెలుసుకుందాం.. పెరుగు %-% అవిసెగింజలు.. పెరుగు తినడం వల్ల పేగులు శుభ్రపడతాయి. మలబద్ధకంతో బాధపడుతుంటే, పెరుగు తినడం వల్ల ప్రేగు కదలికలు సులభతరం అవుతాయి. పెరుగులో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇది మంచి బ్యాక్టీరియాను పెంచడం ద్వారా జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. అవిసె గింజలు చాలా చిన్నగా కనిపించవచ్చు.. కానీ అవి సూపర్ ఫుడ్స్ లాగా పనిచేస్తాయి. అవి మన శరీర పెరుగుదలకు కూడా చాలా అవసరం. ఈ విత్తనాలలో అనేక పోషకాలు కనిపిస్తాయి. ఇవి శరీరానికి అన్ని విధాలుగా ప్రయోజనం చేకూరుస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవిసె గింజలు ఫైబర్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు, ఆరోగ్యకరమైన ప్రోటీన్లు, ఫినోలిక్ సమ్మేళనాలు, ఖనిజాలకు మంచి మూలం.. అందుకే.. అవిసె గింజలను రోజువారీ ఆహారంలో సులభంగా చేర్చవచ్చు.

### బొప్పాయిని అరటి పండుతో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?



అరటిపండు, బొప్పాయి ఈ రెండు రకాల పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆరోగ్య నిపుణులు కూడా ఈ రెండు పండ్లను ఎక్కువగా తినాలని చెబుతుంటారు. అంతేకాకుండా ఈ రెండూ పండ్లు అన్ని చోట్ల అందరికీ అందుబాటులో ఉంటాయి. అయితే ఈ పండ్లు వేర్వేరుగా..బొప్పాయిని అరటి పండుతో కలిపి తింటే ఏమవుతుందో తెలుసా?అరటిపండు, బొప్పాయి ఈ రెండు రకాల పండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటి ఆరోగ్య ప్రయోజనాలు ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఆరోగ్య నిపుణులు కూడా ఈ రెండు పండ్లను ఎక్కువగా తినాలని చెబుతుంటారు. అంతేకాకుండా ఈ రెండూ పండ్లు అన్ని చోట్ల అందరికీ అందుబాటులో ఉంటాయి. అయితే ఈ పండ్లు వేర్వేరుగా తినాలి. అదే కలిపి తిన్నారో మొదటికే మోసం వస్తుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.